క్లుప్తంగా

ఎమ్మెల్యే గణేష్‌కు అభినందనలు



ఎమ్మెల్యే గణేష్‌కు మిఠాయి తినిపిస్తున్న పార్టీ మహిళా విభాగం సభ్యులు

నర్సీపట్నం: ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను వైఎస్సార్‌సీపీ నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ప్రకటించడంతో మున్సిపాలిటీ పార్టీ మహిళా విభాగం అభినందనలు తెలిపింది. మహిళలు ఎమ్మెల్యే నుదిట తిలకం దిద్ది విజయీభవ అంటూ దీవించారు. మిఠాయి తినిపించి, అందరికీ పంచిపెట్టారు. గణేష్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందిస్తామని పార్టీ టౌన్ మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ పేర్కొన్నారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, కో ఆప్షన్ సభ్యురాలు షేక్ రోజా, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లలిత, శారద పాల్గొన్నారు.

వడ్డాది చర్చి వద్ద చెలరేగిన మంటలు



వడ్డాది చర్చి వద్ద కాలిపోయిన చెట్లు

బుచ్చెయ్యపేట: వడ్డాది చర్చి వద్ద సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. భీమునిపట్నం-నర్సీపట్నం ప్రధాన రోడ్డును ఆనుకుని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కోవెల అప్పనదొర జెడ్పీ హైస్కూల్‌కు మధ్యలో చర్చి ఉంది. దీని చుట్టూ పలు చెట్లతోపాటు కర్రలతో ఫెన్సింగ్ వేశారు. దారిన పోయే గుర్తు తెలియని వ్యక్తులు కాల్చిపారేసిన సిగరెట్టు పీక గాలికి రాజుకుని మంటలు వ్యాపించాయి. సమాచారం మేరకు చోడవరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి స్థానిక యువకులతో కలిసి మంటలను అదుపు చేశారు. దాంతో ప్రమాదం తప్పింది. చెట్లు, కర్రల దడి కాలిపోయాయి.

కో ఆపరేటివ్ మాజీ అధ్యక్షుడి మృతికి సంతాపం



నాగరాజు (ఫైల్)

మాడుగుల: సత్యవరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, కోఆపరేటివ్ మాజీ అధ్యక్షుడు ఇందుకూరి నాగరాజు (58) మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆయనకు గుండెపోటు రావడంతో సోమవారం విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. 14 ఏళ్లపాటు ఎం.కె. వల్లాపురం సహకార సంఘ అధ్యక్షుడిగా పని చేశారు. బాధిత కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఫోన్లో పరామర్శించారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటానని భరోసా కల్పించారు. జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, పార్టీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంతాపం తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎంపీటీసీ ఎర్రయ్యమ్మ, గ్రామ పెద్దలు

రోలుగుంట: స్థానిక నూకాంబిక ఆలయ పునర్నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ మద్దు యర్రయ్యమ్మ, గ్రామ పెద్దలు పోతల లక్ష్మీశ్రీనివాస్, సుర్ల వెంకునాయుడు సోమవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఇక్కడ ఆలయం నిర్మించి వందేళ్లు దాటడంతో శిథిలమైంది. దీంతో మునసబ్ కుటుంబీకులు నిర్మాణానికి ముందుకొచ్చారు. కార్యక్రమంలో బుద్దు శ్రీను, అల్లు శ్రీను, మద్దు శ్రీను పాల్గొన్నారు

15 లీటర్ల సారాతో ఇద్దరు అరెస్టు

రావికమతం: సారా విక్రయిస్తున్న కిత్తంపేట గ్రామానికి చెందిన దాసరి అబ్బాయి, కాలనీకి చెందిన మొగ్గ చిన్నను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామని కొత్తకోట ఎస్‌ఐ లక్ష్మణ్ సోమవారం తెలిపారు. సారా విక్రయాలపై సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. నిందితుల నుంచి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు.



పరీక్షకు ముందు ఎ.కోడూరు సరస్వతీదేవి మందిరంలో వసతిగృహ విద్యార్థులు



బుచ్చెయ్యపేట: బంగారుమెట్ట పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు



గొలుగొండ: పరీక్షకు వెళుతున్న విద్యార్థినులు



రోలుగుంట కేంద్రంలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

ప్రారంభమైన 'పది' పరీక్షలు

- కట్టుదిట్టమైన భద్రతా చర్యలు
- నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో ప్రశాంతం
- గురుకుల విద్యార్థులకు ప్రత్యేక బస్సు సౌకర్యం

నర్సీపట్నం: పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటీ, మండలంలో తొమ్మిది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను తనిఖీ చేసి కేంద్రాల్లోకి అనుమతించారు. మాల్ ప్రాక్టీస్‌కు తావ లేకుండా 144 సెక్షన్ అమలు చేశారు. తొమ్మిది పరీక్ష కేంద్రాల్లో 2,111 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2,085 మంది హాజరయ్యారని ఎంఈవోలు సిహెచ్.తలుపులు తెలిపారు.

బుచ్చెయ్యపేటలో 14 మంది గైర్హాజరు

బుచ్చెయ్యపేట: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు తొలిరోజు 14 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 486 మంది విద్యార్థులకుగాను సోమవారం నిర్వహించిన పరీక్షలకు 472 మంది మాత్రమే హాజరయ్యారు. దిబ్బిడి హైస్కూల్‌లో 154 మందికిగాను 154 మంది, వడ్డాది హైస్కూల్‌లో 332 మందికిగాను 318 మంది మాత్రమే హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్, తాగునీరు, వైద్య సేవలు ఏర్పాటు చేశారు.

గొలుగొండ: మండలంలో చీడిగుమ్మల, గొలుగొండ గురుకుల కళాశాల, కృష్ణదేవిపేట జెడ్పీ హైస్కూల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ మూడు కేంద్రాల్లో 602 మంది విద్యార్థులకుగాను 15 మంది గైర్హాజరయ్యారని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. కృష్ణదేవిపేట, గొలుగొండ ఎస్‌ఐలు ఉపేంద్ర, కృష్ణారావుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

12 మంది..

రోలుగుంట: స్థానిక జెడ్పీ హైస్కూలు కేంద్రంలో సోమవారం పదో తరగతి పరీక్షలకు 231 మంది విద్యార్థులకుగాను 219 మంది హాజరైనట్టు చీఫ్ సూపరింటెండెంట్ దాడిశెట్టి రమేష్ కుమార్ తెలిపారు. ఇక్కడ డీవోగా శేఖర్ వ్యవహరించారు.

నలుగురు..

రావికమతం: మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో పది పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. రావికమతం రెండు హైస్కూళ్లలో 345 మంది, కొత్తకోటలో 193, దొండపూడిలో 187, మరుపాక మోడల్ స్కూల్‌లో 186 మంది పరీక్షలకు హాజరయ్యారు.

22 మంది..

చోడవరం రూరల్: మండలంలో ఆరు కేంద్రాల్లో పది పరీక్ష కేంద్రాల్లో 1,149 మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, తొలి రోజు 22 మంది గైర్హాజరయ్యారు. గాంధీ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 144 మందికి 11 మంది, గోవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 235 మందికి ఆరుగురు, లక్కవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 87 మందికి ఇద్దరు, చోడవరం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 240 మందికి, సూర్య మహతి ఉన్నత పాఠశాలలో 205 మందికి, భాష్యం ఉన్నత పాఠశాలో 238 మందికి ఒక్కొక్కరు గైర్హాజరయ్యారు. ఎంఈవో ఎస్.జయలక్ష్మి చోడవరంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాల, భాష్యం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాలను తనిఖీ చేశారు. సీఐ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐలు సూర్యనారాయణ, శేఖరం తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



కృష్ణదేవిపేట వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్‌ఐ ఉపేంద్ర



కె.కోటపాడు కేంద్రం వద్ద విద్యార్థులు

10 మంది..

మాకవరపాలెం: మండలంలో స్థానిక ఉన్నత పాఠశాల, మాంటిస్సోరి, తామరం ఇమ్మానుయేలు స్కూల్ కేంద్రాల్లో పది పరీక్షలకు పది మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మాకవరపాలెం, గిడుతూరు, జి.కోడూరు, బూరుగుపాలెం, వజ్రగడ హైస్కూళ్లతోపాటు కేజీబీవీ, తామరం ఇమ్మానుయేలు హైస్కూళ్ల నుంచి 544 మంది విద్యార్థులకుగాను 534 మంది హాజరయ్యారని ఎంఈవో మూర్తి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచే వీరిని తనిఖీలు చేసి కేంద్రాల్లోకి అనుమతించారు.

16 మంది..

మాడుగుల/రూరల్: మండలంలో ఒమ్మలి, కేజేపురం, తాటిపర్తి, ఆర్‌సీఎం, మాడుగుల జెడ్పీ బాలికల హైస్కూల్ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఐదు పరీక్ష కేంద్రాల్లో 682 మంది రెగ్యులర్, 65 మంది సప్లిమెంటరీ విద్యార్థులకుగాను 16 మంది గైర్హాజరయ్యారని ఎంఈవోలు పాండురంగారావు, దేముడమ్మ తెలిపారు. 16 మందిలో 13 మంది సప్లిమెంటరీ, ముగ్గురు రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఎస్‌ఐ పర్యవేక్షించారు.

ముగ్గురు..

చీడికాడ: మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. కోనాం బాలికల గురుకుల పాఠశాల కేంద్రంలో 170 మందికిగాను ఒకరు, చీడికాడ జీహెచ్ స్కూల్‌లో 139 మందికిగాను ఇద్దరు హాజరు కాలేదు. ఏపీ మోడల్ స్కూల్‌లో 184 మంది హాజరయ్యారు.

13 మంది...

కె.కోటపాడు: మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పది పరీక్షలకు 13 మంది గైర్హాజరయ్యారు. కె.కోటపాడు హైస్కూల్‌లో 214 మంది విద్యార్థులకుగాను 206 మంది, అయ్యన్న ఇంగ్లిష్ మీడియం కేంద్రంలో 175 మందికి 172, ఎ.కోడూరు హైస్కూల్‌లో 169 మందికి 167 మంది హాజరయ్యారని ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, జే రమేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఒకరు..

దేవరాపల్లి: మండలంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు తొలి రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. తెనుగుపూడి కేంద్రంలో పరీక్ష రాయాల్సిన విద్యార్థిని దేవరాపల్లి కేంద్రానికి రావడంతో ఎస్‌ఐ డి. నాగేంద్ర వెంటనే స్పందించి మహిళ కానిస్టేబుల్ చంద్రకళ ద్విచక్రవాహనంపై అక్కడికి చేర్చారు. ఈ రెండు కేంద్రాల్లో 443 మంది విద్యార్థులకుగాను దేవరాపల్లి కేంద్రంలో ఒక విద్యార్థి హాజరు కాలేదు. పరీక్ష రాసిన వారిలో ఆరుగురు దివ్యాంగులు ఉన్నారు. తెనుగుపూడి గురుకుల విద్యాలయం విద్యార్థులు దేవరాపల్లి కేంద్రానికి చేరుకునేందుకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసింది.



మాడుగుల: ఒమ్మలి హైస్కూల్‌కు ట్రాలీ సైకిల్‌పై వస్తున్న దివ్యాంగ విద్యార్థి



మాకవరపాలెం కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది



పది పరీక్షలు రాయడానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులో వెళ్తున్న నర్సీపట్నం గురుకుల విద్యార్థులు



దివ్యాంగుడైన కుమారుడు శంకర్‌ను తెనుగుపూడి కేంద్రానికి తీసుకెళ్తున్న తల్లి

నాట్‌లో కె.కోటపాడు విద్యార్థులకు ర్యాంకులు

పూర్వ వీసీ ముర్రు ముత్యాలనాయుడు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీనిధి దూళిపాల, పూర్వ వీసీ ముర్రు ముత్యాలనాయుడు

కె.కోటపాడు: నేషనల్ ఎనలైటికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (నాట్)లో గ్రామీణ ప్రాంతానికి చెందిన అయ్యన్న ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు ర్యాంకులు సాధించడం హర్షణీయమని అమెరికాలో న్యాయవాద వృత్తిలో అటార్నీగా పనిచేస్తున్న శ్రీనిధి దూళిపాల అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రెండో దశ నాట్ ఫలితాల్లో అయ్యన్న పాఠశాల నుంచి 7వ తరగతి విద్యార్థులు చైతన్యరామ్, లక్ష్మీ లోహిత ప్రియ 8వ ర్యాంకును, మోహిత, తేజస్విని, 3వ తరగతి చదువుతున్న రెడ్డి మేఘన 12వ ర్యాంకు, 8వ తరగతి చదువుతున్న లెక్కల దినేష్ 13వ ర్యాంకు సాధించారు. వీరిని సోమవారం స్థానిక పాఠశాలలో శ్రీనిధి దూళిపాలతోపాటు పూర్వ వైస్ చాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణమూర్తి, అయ్యన్న విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఖాసిం అభినందించారు. ప్రతిభ పరీక్షలతో విద్యార్థుల్లో సామర్థ్యం బయట పడుతుందని ముత్యాలనాయుడు అన్నారు.

చేసిన మంచిని గుర్తించి.. మళ్లీ ఆశీర్వదించండి

ఎమ్మెల్యే గణేష్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

నర్సీపట్నం: మున్సిపాలిటీ ప్రజలందరికీ మంచి చేశాం.. మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. తన మొదటి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని పట్టణంలోని కోమటి వీధి నుంచి ప్రారంభించారు. ఆర్యవైశ్యులంతా ఆయనకు ఘన స్వాగతం పలికి తిలకం దిద్ది హారతులు పట్టారు. ఈ క్రమంలో ఆర్యవైశ్య పెద్దలు తాటికొండ బ్రహ్మలింగస్వామి, అప్పలరాజు తదితరుల ఇళ్లకు వెళ్లి మళ్లీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని గణేష్ కోరారు. మున్సిపాలిటీలో ఏ ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి చేశానని, మెయిన్‌రోడ్ల విస్తరణతోపాటు వార్డుల్లో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వీటితోపాటు రాజకీయ పార్టీలు, కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. దీనిని గుర్తించుకుని ఓటు ద్వారా తనకు మద్దతు తెలియజేయాలని కోరారు.



ఎమ్మెల్యే గణేష్‌ను ఆశీర్వదిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

అందరి ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యేగా విజయం సాధించి నర్సీపట్నం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, సిద్ధి వినాయక ఆలయ చైర్మన్ దేవత అరుణ, సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను తదితరులు ఉన్నారు.

మండలాలకు ఏఆర్వోల నియామకం

సాక్షి, అనకాపల్లి: అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మండలానికి ఒక సహాయ రిటర్నింగ్ అధికారి (ఏఆర్వో)ని నియమించారు. తహసీల్దార్లు ఆయా మండలాలకు ఏఆర్వోలుగా వ్యవహరిస్తారు.

చోడవరం నియోజకవర్గం

చోడవరం-పి.వేణుగోపాలరావు (8500525525)
బుచ్చెయ్యపేట-కె.శ్రీకాంత్ (9441416480)
రావికమతం-ఎస్.రామారావు(8500019345)
రోలుగుంట-కె.రవిచంద్ర (8333988779)

మాడుగుల నియోజకవర్గం

వి.మాడుగుల-టి.సత్యనారాయణ (8519821156)
చీడికాడ-బి.ప్రకాష్‌రావు (8919726971)
దేవరాపల్లి-జి.లక్ష్మీనారాయణ(9866217266)
కె.కోటపాడు- జె.ఈశ్వరమ్మ(9441287917)

నర్సీపట్నం నియోజకవర్గం

నర్సీపట్నం-కె.శ్రీరాములు (9491928651)
మాకవరపాలెం-బి.మురళీమోహన్‌రావు (9573165557)
గొలుగొండ-జి.ప్రభాకర్ రాజు (9704106957)
నాతవరం-ఎస్.రమేష్‌కుమార్(9441806338)

నైపుణ్యాలతో జిల్లా మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి

చోడవరం రూరల్: నైపుణ్యం, నూతన మార్కెటింగ్ ఒరవడులు అలవరచుకోవడం ద్వారా జిల్లాలోని మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆర్గనైజేషన్ ఆఫ్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్(ఆర్క్) సంస్థ కార్యదర్శి డి.ఎస్. ప్రసాద్ సూచించారు. సోమవారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఔత్సాహిక యువ ఆక్వా రైతులకు శిక్షణ ఇచ్చారు. కేంద్ర సంస్థ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్‌ప్రెన్యూర్ (నిమ్స్మె) ఆర్థిక సహాయంతో 'సేవ' సంస్థ ఆధ్వర్యంలో 30మంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చారు. నిమ్స్మె ఫ్యాకల్టీ మెంబర్ వివేక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అపారమైన సముద్ర వనరులు ఉన్నందున యువత నైపుణ్యాభివృద్ధిని సాధించి మరో పది మందికి ఉపాధి కల్పించే దిశగా యోచన చేయాలన్నారు. 'సేవ' సంస్థ కార్యదర్శి కె.శ్రీనివాస్ సంధానకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రియదర్శిని సంస్థ కోఆర్డినేటర్ సుశీల, ధరణి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ హరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్క్ సంస్థ కార్యదర్శి ప్రసాద్

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్




సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు

నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకుల మధ్య మనస్పర్థలు ఉంటే పక్కన పెట్టి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. మరోసారి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడించాలన్నారు. అత్యధిక స్థానాలు గెలిచి మళ్లీ సీఎంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ప్రజలను ఓటు అడిగే ధైర్యం తమ పార్టీకే ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి వాగ్దానం నెరవేర్చిన ఏకైక సీఎం జగన్ అని కొనియాడారు. సీఎం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌ల ద్వారా గ్రామాల్లో ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. విద్య, వైద్య రంగాలకు సముచిత స్థానం కల్పించారన్నారు. వైఎస్సార్‌సీపీ కుటుంబంలోని ప్రతి కార్యకర్త, నాయకులని కలుపుకుని పని చేయాలన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ జెండా మళ్లీ ఎగిరేలా సమష్టిగా కృషి చేయాలన్నారు. చిత్తశుద్ధితో పని చేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో సముచితస్థానం కల్పిస్తామన్నారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, లెక్కల సత్యనారాయణ, రుత్తల శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, నాయకులు చింతకాయల వరుణ్, డాక్టర్ లక్ష్మీకాంత్, ఎంపీపీలు రుత్తల సత్యనారాయణ, మణికుమారి, మాజీ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ మండల, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

45 మందికి నేత్ర పరీక్షలు



కంటి పరీక్ష చేస్తున్న రమ్యశ్రీ

రోలుగుంట: శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సోమవారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 45 మందికి ఆప్తాలమిస్టులు శృతి, రమ్యశ్రీ, ధనలక్ష్మి, రామలక్ష్మి కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేసినట్టు క్యాంపు కో-ఆర్డినేటర్ సిహెచ్ అశ్వనీకుమార్ తెలిపారు.

విగ్రహాలకు ముసుగులు



మాడుగులలో శిలాఫలకాన్ని కప్పి వేసిన దృశ్యం


మాడుగుల/రూరల్: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయించారు. ఎన్నికల బృందాలు అలసత్వం లేకుండా విధులు నిర్వర్తించాలని మాడుగుల నియోజకవర్గ ఆర్వో సత్యవాణి తెలిపారు. సోమవారం నాలుగు మండలాల ఎన్నికలు నిర్వహణ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. నియోజకవర్గంలో 235 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.

నాతవరం: వల్లంపేట, మాధవనగరం పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో జాగారపు రాంబాబు ఆకస్మికంగా సందర్శించారు. వల్లంపేట కేంద్రం వద్ద శిథిలమైన తలుపును మార్చు చేయాలని పంచాయతీ కార్యదర్శి రమణను ఆదేశించారు.

మాకవరపాలెం: విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో చంద్రరావు సచివాలయ సిబ్బందికి స్పష్టం చేశారు. జి.కోడూరు సచివాలయాన్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కొండలఅగ్రహారం, జి.కోడూరు, తదితర గ్రామాల్లో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తహసీల్దార్ మురళీమోహన్‌రావు తొలగించారు. ఆయన వెంట డీటీ శంకర్రావు, సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

నర్సీపట్నం ఆర్డీవో జయరాం



అధికారులతో సమావేశమైన ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయరాం



శిలాఫలకాన్ని పేపర్లతో కప్పివేయిస్తున్న చోడవరం నియోజకవర్గ ఆర్వో చిన్నికృష్ణ

నర్సీపట్నం: ఎన్నిల విధులు సక్రమంగా నిర్వర్తించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హెచ్.వి.జయరాం అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులకు సంబంధించి అన్ని టీమ్‌లతో సోమవారం ఆయన తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో చిన్న పొరపాట్లు జరిగినా ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ఆరోపణలు, ఒత్తిళ్లు, విమర్శలకు తావివ్వకుండా ఎన్నికల విధులు నిబద్ధతో నిర్వహించాలన్నారు. ఏదైనా అంశంపై స్పష్టత లేకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల కోడ్ అమలు విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీమ్‌లు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలన్నారు.

ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పార్టీల బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫొటోలు, జెండాలను ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి శ్రీరాములు, వివిధ టీమ్‌ల అధికారులు పాల్గొన్నారు.

చోడవరం: ఎన్నికల కోడ్ అమలు చేయడంలో అధికారులు, రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అనకాపల్లి ఆర్డీవో జీవి చిన్నికృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతోను, ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు అధికారులతోనూ సోమవారం ఆయన వేర్వేరుగా సమావేశమయ్యారు. ఎన్నికల నిబంధనలు ప్రతీ రాజకీయ పార్టీ పాటించాలన్నారు. పలు చోట్ల ఇటీవల అధికార పార్టీ ప్రారంభోత్సవాలు చేసిన శిలాఫలకాలకు కాగితాలు అంటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జన్నవరం, పీఎస్‌పేటలో రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. సమావేశాల్లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ మండల అధ్యక్షులు దొడ్డి వెంకట్రావు, బొడ్డేడ గంగాధర్, బీజేపీ, జనసేన, కమ్యూనిస్టు పార్టీల నాయకులు పాల్గొన్నారు.